స్ఫూర్తిదాయకంగా..మితభోజనం

ప్రారంభించిన సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ ● 50 నుంచి 55 రోజుల వరకు కొనసాగనున్న మితభోజనం

అమీర్‌పేట్, ఏప్రిల్ 10: తమ వయోభారాన్ని కూడా ఖాతరు చేయకుండా వయోధిక పౌరులు చేపడుతున్న సామాజిక సేవలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. ఎస్ఆర్‌నగర్‌లో శ్రీ శ్రీనివాస సమాజ సేవ చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ, రిటైర్ ఐఆర్ఎస్ అధికారి డి.పార్థసారథి నేతృత్వంలో 13 ఏండ్లుగా ప్రతి వేసవిలో 50 రోజులకు పైగా కొనసాగే ఉచిత మధ్యాహ్న మిత భోజన శిబిరాన్ని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ బీకేగూడలో బుధవారం ప్రారంభించారు. అనంతరం వయోధికులతో కలిసి భోంచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భోజన నాణ్యత పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, వయోధికుల స్ఫూర్తిదాయక సేవలను కొనియాడారు.దాతల చేయూతతో ప్రతిరోజూ కనీసం 300 మందికి తగ్గకుండా మిత భోజనాన్ని అందిస్తూ ఆకలి, దాహార్తిని తీరుస్తుండడం అభినందనీయమన్నారు. అదే సమయంలో వయోధిక పౌరులు తమ ఆరోగ్యాల పట్ల కూడా అప్రమత్తతతో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి, చలివేంద్రం దాతలు డాక్టర్ శ్యాంసుందర్‌రాజ్, ట్రస్ట్ సభ్యులు కృష్ణారెడ్డి, కృష్ణదేవ్ గౌడ్, అరవింద్‌గౌడ్, ఎస్ఆర్‌నగర్ వయోధికుల సంఘం అధ్యక్షులు మాణిక్‌రావు పాటిల్, పూర్వ అధ్యక్షుడు సహదేవ్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు అశోక్‌యాదవ్, కొలను బాల్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, రాజేష్ ముదిరాజ్, కూతురు నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఆర్‌నగర్‌లో ప్రారంభించిన మితభోజన కార్యక్రమంలో అన్నం వడ్డిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

'ఓయూను క్లోజ్ క్యాంపస్ చేయాలి'

రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందజేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, ఏప్రిల్ 10: ఉస్మానియా యూనివర్సిటీని క్లోజ్ క్యాంపస్‌గా చేసి, ఓయూలో విద్యావాతావరణాన్ని కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఓయూ కౌన్సిల్ నాయకులు అధికారులను కోరారు. ఈ మేరకు ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ ఓయూ కార్యదర్శి నెల్లి సత్య మాట్లాడుతూ బయట వాహనాలు, వ్యక్తులు లోపలికి ప్రవేశించకుండా ఎన్‌సీసీ గేటు నుంచి అడిక్‌మెట్ ఫ్లైఓవర్‌ను కలుపుతూ రోడ్డు నిర్మించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఓయూలోకి కొంతమంది బయటి వ్యక్తులు ప్రవేశించి, గంజాయి, మద్యం సేవించడం, మహిళల హాస్టళ్లలోకి ప్రవేశించి వేధించడం, వాహనాలు నేర్పించడం, రియల్ ఎస్టేట్ దందాలు చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వీటిని అరికట్టేందుకు ఓయూను క్లోజ్డ్ క్యాంపస్‌గా చేయడమే తప్ప మరో పరిష్కారం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు భగత్, శ్రీకాంత్, అశ్వన్ తదితరులు పాల్గొన్నారు.

సొంతగూటికి జంపన

కంటోన్మెంట్: కంటోన్మెంట్‌లో జరగనున్న ఉప ఎన్నికల నేపథ్యంలో బీజేపీకి బిగ్ షాక్ తగిలింది. ఈ క్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొద్ది రోజులుగా జంపన ప్రతాప్‌తో కాంగ్రెస్ పెద్దలు మంతనాలు జరుపుతున్నారు. మైనంపల్లి హన్మంతరావు, కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ గణేష్‌లతో కలిసి ముఖ్యమంత్రి నివాసానికి చేరుకున్న జంపన్నకు సీఎం పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

నివేదిత గెలుపుకోసం కృషి చేస్తాం

కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నివేదితను ప్రకటించిన సందర్భంగా కార్ఖానాలోని క్యాంపు కార్యాలయంలో ఆమెను కలిసి మద్దతు ప్రకటిస్తున్న బీఆర్ఎస్ నేతలు

కంటోన్మెంట్, ఏప్రిల్ 10: దివంగత ఎమ్మెల్యే సాయన్న కుటుంబానికి బీఆర్ఎస్ శ్రేణులంతా సంపూర్ణ మద్దతు పలుకుతున్నారు. ఈ మేరకు సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని పలు వార్డులకు చెందిన గులాబీ ముఖ్యనేతలు, కార్యకర్తలు బుధవారం కార్ఖానాలోని క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు నివేదితను కలిసి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. నివేదిత వెంటే ఉంటూ ఆమె గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో ఎగిరేది గులాబీజెండానేనని తేల్చిచెప్పారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు రవి కుమార్, దీనానాథ్ యాదవ్, రఘురామన్, జిలానీ, మురళీయాదవ్, ఆనంద్, శేఖర్, రాజు యాదవ్, దర్శన్ పాల్గొన్నారు.

సికింద్రాబాద్ జిల్లా ఏర్పాటే లక్ష్యంగా..

లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్‌గౌడ్

ఎల్లమ్మ దేవాలయంలో పూజలు చేస్తున్న గుర్రం పవన్‌కుమార్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి తదితరులు

అమీర్‌పేట్, ఏప్రిల్ 10 : ప్రత్యేక సికింద్రాబాద్ జిల్లా ఏర్పాటయ్యే వరకు వివిధ కార్యక్రమాల ద్వారా తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. సికింద్రాబాద్ జిల్లా సిద్ధించాలని కోరుకుంటూ బుధవారం ఉదయం సికింద్రాబాద్ మహంకాళి దేవాలయంలో అమ్మవారికి పూజలు నిర్వహించిన అనంతరం అక్కడి నుంచి బల్కంపేట ఎల్లమ్మ దేవాలయం వరకు జిల్లా సాధన సమితి ప్రతినిధులు పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రకు బల్కంపేట ఎల్లమ్మ దేవాలయం వద్ద మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి నేతృత్వంలో బీఆర్ఎస్ నాయకులు హనుమంతారావు, అశోక్‌యాదవ్, నారాయణ రాజు తదితరులు స్వాగతం పలికారు. ఎల్లమ్మ అమ్మవారికి పూజలు నిర్వహించిన అనంతరం పవన్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. వచ్చే వారం బల్కంపేట ఎల్లమ్మ ఆలయం నుంచి జూబ్లీహిల్స్ పెద్దమ్మ దేవాలయం వరకు పాదయాత్ర ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి ప్రధాన కార్యదర్శి సాధం బాల్‌రాజ్ యాదవ్, ఉపాధ్యక్షులు శైలేందర్, బాబూరావు, సభ్యులు జగదీష్, శ్రీకాంత్‌రెడ్డి, కృష్ణ ముదిరాజ్, అశోక్, సుధాకర్‌రెడ్డి, ముక్కా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పింగళి వెంకయ్యకు భారతరత్న ఇవ్వాలి

ముషీరాబాద్, ఏప్రిల్ 10 : జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్యకు భారతరత్న ఇవ్వాలని ధరణి వ్యవహారాల కమిటీ చైర్మన్ ఎం.కోదండరెడ్డి అన్నారు. పింగళి వెంకయ్య చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రాంనగర్‌గుండు వద్ద జరుగుతున్న జాతీయ పతాక ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు.

తార్నాక చౌరస్తాలో..చలివేంద్రం ప్రారంభం

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి

ఉస్మానియా యూనివర్సిటీ, ఏప్రిల్ 10: శ్రీ సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో తార్నాక చౌరస్తాలో ఏర్పాటు చేసిన చలివేంద్రం, మజ్జిగ పంపిణీ శిబిరాన్ని నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నగరంలో ఎండ లు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయని, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తగినంత మంచినీరు తీసుకోవాలని, అవసరమైతే తప్ప మధ్యాహ్నం సమయాలలో బయటకు రాకూడదన్నారు. స్వచ్ఛంద సంస్థలు చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల దాహాన్ని తీర్చాలని కోరారు. మంచినీటిని ఎవరూ వృథా చేయకూడదని సూచించా రు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కా ర్మిక విభాగం అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి, శ్రీ సత్యసాయి సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు: సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉపఎన్నిక సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థిగా సాయన్న కూతురు నివేదితను బుధవారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించిన సందర్భంగా పలువురు బీఆర్ఎస్ నాయకులు, స్థానికులు ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఓయూ బీఈడీ మెస్ టిఫిన్‌లో బల్లి

చీఫ్ వార్డెన్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థులు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ బీఈడీ హాస్టల్‌కు సంబంధించిన మెస్‌లో బుధవారం ఉదయం విద్యార్థులు టిఫిన్ చేస్తుండగా ఇడ్లి చెట్నీలో బల్లి కనిపించడంతో తీవ్ర కలకలం రేగింది. ఆగ్రహానికి గురైన విద్యార్థులు చీఫ్ వార్డెన్ కార్యాలయం ముందు ఆందోళన బాట పట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడు తూ.. ఆహార నాణ్యతపై అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోయారు. మెస్‌లో పనిచేస్తున్న నలుగురు సిబ్బందిని బదిలీ చేస్తున్నట్లు చీఫ్ వార్డెన్ డాక్టర్ కొర్రెముల శ్రీనివాస్ ఆదేశాలు జారీ చేశారు. ఇతర అధికారులతో కలిసి హాస్టల్, మెస్‌ను పరిశీలించారు. ఈ ఘటనపై అధికారులు దర్యాప్తు చేపట్టారు.

మల్లన్న ఆలయంలో కల్యాణం

బన్సీలాల్‌పేట్, ఏప్రిల్ 10 : ఉగాది వేడుకల్లో భాగంగా భోలక్‌పూర్‌లోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో రెండో రోజైన బుధవారం శివశక్తులు, ఒగ్గు కళాకారులు, పురోహితులు అగ్ని గుండాలపై నడిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు మాజీ కార్పొరేటర్ ఏసూరి సావిత్రి మహేశ్, ఆలయ కమిటీ చైర్మన్ శ్రీరాములు, సభ్యులు నాగలక్ష్మి, జనార్దన్, వెంకట్‌బాబు, లక్ష్మి, ఈఓ జ్యోతి,డివిజన్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజు తదితరులు వారికి స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారికి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లమ్మ తల్లికి బోనం సమర్పించారు.

తార్నాక డివిజన్‌లో కిషన్‌రెడ్డి ప్రచారం

ప్రచారంలో భాగంగా తార్నాక డివిజన్‌లో నిర్వహించిన కార్నర్ సమావేశంలో మాట్లాడుతున్న కిషన్‌రెడ్డి

ఉస్మానియా యూనివర్సిటీ, ఏప్రిల్ 10: త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సికింద్రాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తార్నాక డివిజన్‌లో బుధవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. డివిజన్‌లోని లాలాపేట, సత్యనగర్, సిరిపురి కాలనీ, చంద్రబాబునగర్, లక్ష్మీనగర్ ప్రాంతాల్లో జీప్ యాత్ర, బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం లాలాపేట వివేకానంద చౌక్ వద్ద కార్నర్ మీటింగ్‌లో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా కాలంలో దేశప్రజలందరికీ ఉచిత టీకాలు, పేద ప్రజలకు ఉచితంగా బియ్యం పంపిణీ కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. మహిళల స్వయం సమృద్ధి కోసం రూ.20 లక్షల వరకు రుణాలు అందించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. ముస్లిం ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేసి, వారి సంక్షేమానికి పాటుపడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మేకల సారంగపాణి, బండ కార్తీక చంద్రారెడ్డి, శ్యాసుందర్, నాగేశ్వర్‌రెడ్డి, బండ చంద్రారెడ్డి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో జెక్ కాలనీ కృషి

జేఎస్టీ సాయిని సన్మానిస్తున్న ఫెడరేషన్ అధ్యక్షులు డాక్టర్ మల్లు ప్రసాద్

అమీర్‌పేట్, ఏప్రిల్ 10: సనత్‌నగర్ జెక్‌కాలనీ రెసిడెంట్స్ ఫెడరేషన్ ఆవిర్భావ వేడుకలు కాలనీ నివాసితులు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగా వివిధ రంగాల్లో ప్రతిభ చాటుతున్న వారిని సత్కరించారు. ఇటీవల నంది అవార్డు పొందిన కాలనీకి చెందిన ప్రముఖ హిందీ సాహితీవేత్త డాక్టర్ ఇనుగంటి లావణ్య, సరోజినీదేవి కంటి ఆసుపత్రి మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.రవీందర్‌గౌడ్, ఆసరా కమిటీ ఉపాధ్యక్షులు జేఎస్టీ సాయి, ప్రముఖ సామాజికవేత్త చింతిరెడ్డి అనంతరెడ్డి తదితరులకు కాలనీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఘనంగా సత్కరించారు. జెక్‌కాలనీ ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ మల్లు ప్రసాద్, డీఆర్ఎస్ చందుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాలనీ నివాసితులు పాల్గొన్నారు. తమ సమస్యల పరిష్కారానికి కాలనీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కాలనీ నివాసితులంతా ఒక్కతాటిపైకి వచ్చి పోరాడుతుండడం అభినందనీయమని వక్తలు పేర్కొన్నారు.

పార్టీలు మారే నేతలకు

బుద్ధి చెబుదాం

ఇందిరానగర్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెంకటేశ్

బంజారాహిల్స్, ఏప్రిల్ 10: వ్యక్తిగత స్వార్థాల కోసం పార్టీలు మారే నాయకులకు రానున్న ఎన్నికల్లో ఓటర్లు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ అన్నారు. జూబ్లీహిల్స్ డివిజన్ ఇందిరానగర్‌లో బీఆర్ఎస్ బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావును గెలిపించాలని కార్యకర్తలు నిర్ణయించుకున్నారని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కార్యకర్తల శ్రమతో ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి మూడు నెలల్లోనే కాంగ్రెస్‌లోకి మారడమే కాకుండా ఎంపీగా పోటీ చేయడం సిగ్గుచేటు అని అన్నారు. అలాంటి వ్యక్తులను ఓడించడం ద్వారా భవిష్యత్తులో మరెవరూ ఇలాంటి పని చేయకుండా చూడవచ్చని పేర్కొన్నారు. నాయకులు వెళ్లినంత మాత్రాన బీఆర్ఎస్ బలహీనపడే పరిస్థితి లేదని, నిబద్ధత కలిగిన ఎంతో మంది కార్యకర్తలు కష్టపడి పనిచేసేందుకు ముందుకు వస్తున్నారన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు పెరుక కిరణ్‌కుమార్, విష్ణునాయక్, శంకర్, జ్యోతి, దీపక్, రమణమ్మ, స్రవంతి, విక్కీ, వినయ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలి

రాజకీయ పార్టీ నాయకుల సమావేశంలో ఎన్నికల అధికారి ఐఏఎస్ హేమంత్ కేశవ పాటిల్

రాజకీయ పార్టీ నాయకులు, అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల అధికారి హేమంత్ కేశవ పాటిల్

సికింద్రాబాద్,ఏప్రిల్ 10: సికింద్రాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్, సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నాయకులతో బుధవారం సమావేశం నిర్వహించారు. సికింద్రాబాద్ జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి సికింద్రాబాద్ నియోజకవర్గ పార్లమెంటరీ రిటర్నింగ్ అధికారి ,ఐఏఎస్ హేమంత్ కేశవ పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 18 నుంచి నామినేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు.అందుకు నామినేషన్ ప్రక్రియకు సంబంధించి పలు రకాల సలహాలు,సూచనలు ఇవ్వాలని రాజకీయ పార్టీ నాయకులను కోరారు. నామినేషన్‌కు సంబంధిం చిన పలు రకాల వివరాలను వారికి వివరించారు.అందుకు సంబంధి ంచి ఎజెండా పత్రం నకలును అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని సెగ్మెంట్‌లకు సంబంధించిన ఏఆర్ఓలు,రాజకీయ పార్టీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

వైద్యులుగా మంచి..

పేరు తెచ్చుకోవాలి

సక్సెస్ సమావేశంలో పాల్గొన్న వైద్య విద్యార్థులు

అమీర్‌పేట్, ఏప్రిల్ 10 : విదేశాల్లో వైద్య విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులకు భారత్‌లో జాతీయ స్థాయిలో నిర్వహించిన ఫారిన్ మెడిసిన్ గ్రాడ్యుయెట్ లైసెన్సింగ్ అర్హత పరీక్షలో ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు బుధవారం అమీర్‌పేటలోని ఓ హోటల్ ఈ-వింగ్స్ సంస్థ ఆధ్వర్యంలో సక్సెస్ సమావేశం నిర్వహించారు. కిర్గిజ్‌లో వైద్య విద్య పూర్తి చేసుకున్న విద్యార్థులు భారత్‌లో పూర్తి స్థాయి వైద్యులుగా రాణించేందుకు అవసరమైన ఎఫ్ఎంజీఈ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులు ఇకపై అత్యుత్తమ వైద్యులుగా గుర్తింపు తెచ్చుకోవాలని ప్రొసియమ్ సంస్థ వ్యవస్థాపక డైరెక్టర్ డాక్టర్ జి.భానుప్రకాష్ సూచించారు. 140 కోట్ల జనాభా ఉన్న భారత్‌లో వైద్యుల కొరత తీవ్రంగా ఉందని, వైద్య రంగంలో రోజురోజుకు మారుతున్న విధానాలను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటూ ప్రతి వైద్యుడు నిరంతరం విద్యార్థిలా శ్రమించాలన్నారు. ఈ కార్యక్రమంలో అరైజ్ అకాడమీ డైరెక్టర్ ఖలీల్ అహ్మద్, వశిష్ఠ గ్రూప్ జీఎం వంశీచంద్ర, టీఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎస్.వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బన్సీలాల్‌పేట్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న కార్పొరేటర్ హేమలత

బన్సీలాల్‌పేట్‌లో ఇఫ్తార్ విందు

బన్సీలాల్‌పేట్, ఏప్రిల్ 10 : ముస్లిం సోదరుల కోసం బన్సీలాల్‌పేట్‌లో కార్పొరేటర్ హేమలత లక్ష్మీపతి బుధవారం సాయంత్రం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. రంజాన్ ఉప వాస దీక్ష విరమించిన ముస్లింలకు పండ్లు, హలీమ్‌ను తినిపించారు. తమ డివిజన్‌లో మతసామరస్యంతో అన్ని వర్గాల ప్రజలు సోదరభావంతో కలిసి మెలసి జీవిస్తున్నారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ జావెద్, నాయకులు రుక్ముద్దీన్, అబ్బాస్, అయూబ్, చాంద్, సల్మాన్, అన్వర్ పాషా, మహమ్మద్, ప్రేమ్ కుమార్, కమల్‌కుమార్, నాగభూషణం, కుషాల్, భరత్‌కుమార్‌లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గెలుపే లక్ష్యం

చిక్కడపల్లి, ఏప్రిల్ 10 : సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ భారీమెజార్టీతో విజయం సాధించే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రతి నాయకుడు కృషి చేయాలని ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పాశం రవి బుధవారం ఎమ్మెల్యేను మర్యాద పూర్వకం గా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు జరిగిందన్నారు. ముషీరాబా ద్ నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేశామని తెలిపారు. అపుడు అమలు చేసిన సంక్షేమ పథకాల లబ్ధిదారులు అనేక మంది ఉన్నారని వివరించారు. ఈ విషయాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

కులగణనపై ఒత్తిడి తేవాలి

కాచిగూడ,ఏప్రిల్ 10: కులగణన చేపట్టే విధంగా బీజేపీ సీనియర్ బీసీ నాయకులు ప్రధానిపై ఒత్తిడి తీసుకురావాలని జాతీయ బీసీదళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి డిమాండ్ చేశారు. బుధవారం కాచిగూడలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి, చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. జనాభా గణనలో కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి వేలాది మందితో జాతీయస్థాయిలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

నీటి సమస్య తలెత్తకుండా

చర్యలు తీసుకోండి

నారాయణగూడ జలమండలి జీఎం రామకృష్ణకు వినతిపత్రాన్ని అందజేస్తున్న మహాలక్ష్మి

హిమాయత్‌నగర్, ఏప్రిల్ 10: వేసవిలో ప్రజలకు మంచినీటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని హిమాయత్‌నగర్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మి అన్నారు. బుధవారం నారాయణగూడలోని జల మండలి కార్యాలయంలో జీఎం రామకృష్ణ, మేనేజర్ మహేందర్‌రెడ్డికి కార్పొరేటర్ మహాలక్ష్మి కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. పురాతన పైపులైన్ల స్థానంలో నూతన పైపులైన్ నిర్మాణాలు చేపట్టేందుకు పనులు చేయాలని అన్నారు. బస్తీలు, కాలనీల్లో పాడైన పవర్ బోర్ వెల్‌లను మరమ్మతులు చేయాలని కోరారు. జనార్దన్‌బాడ, విఠల్‌వాడి, లిబర్టీ, ముత్యాలబాగ్, బగ్గీఖాన ప్రాంతాల్లో మంచినీరు సరఫరా సక్రమంగా జరుగకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారని తెలిపారు. జీఎం సానుకూలంగా స్పందించి లీకేజీ అవుతున్న పైప్‌లైన్లు, వాల్వ్‌లను మరమ్మతులు చేయిస్తున్నామని అన్నారు. ఎక్కడైనా నీటి సమస్య ఉంటే పరిష్కారం చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జి.రామన్‌గౌడ్, మహేశ్, అనీశ్ గంగపుత్ర, మల్లేశ్, జక్కి, శేఖర్, హితేశ్, జగదీశ్, అభిషేక్ పాల్గొన్నారు.

15, 16 తేదీల్లో యువజనుల సమస్యలపై సదస్సు

హిమాయత్‌నగర్, ఏప్రిల్ 10: రాష్ట్రంలోని యువజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించేందుకు ఈ నెల 15, 16 తేదీల్లో హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర తెలిపారు. సదస్సు వాల్ పోస్టర్‌ను బుధవారం హిమాయత్‌నగర్‌లోని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేయడం వల్ల యువతపై తీవ్ర ప్రభావం పడుతుందని, ఉపాధి అవకాశాలు లేకపోవడంతో యువత చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సదస్సుకు యువత అధిక సంఖ్యల్లో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

15న 'స్వాలోయింగ్ ది సన్' పుస్తకావిష్కరణ

ఖైరతాబాద్, ఏప్రిల్ 10: ఐక్య రాజ్యసమితి మాజీ అసిస్టెంట్ సెక్రటరీ జనరల్ లక్ష్మి మురుదేశ్వర్ పురి రచించిన 'స్వాలోయింగ్ ది సన్' పుస్తకాన్ని ఈ నెల 15న హోటల్ తాజ్‌కృష్ణలో ఆవిష్కరించనున్నట్లు ప్రభా ఖైతాన్ ఫౌండేషన్ ప్రతినిధి బాబీ కందారియా తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె వివరాలు వెల్లడించారు. సివిల్ సర్వీస్ రంగంలో నాలుగు దశాబ్దాల అనుభవం ఉన్న లక్ష్మి ఇప్పటికే పలు పుస్తకాలు రచించారన్నారు. సమాజంలో స్ఫూర్తి రగిలించే ఆమె పుస్తకాల పరంపరలో భాగంగా 15న పుస్తకాన్ని ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ముఖ్యఅతిథిగా అపోలో ఆస్పత్రుల జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సంగీతారెడ్డి, ఢిల్లీ మాజీ ల